క్లుప్తంగా...

వేడుకగా శ్రీనివాస కల్యాణం



శ్రీనివాస కల్యాణంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్: వేంకటేశ్వర మహామంత్ర పీఠం ఆధ్వర్యంలో తిరుమల శ్రీవారి సంకల్పించిన 111వ కల్యాణాల్లో భాగంగా 54వ శ్రీనివాస కల్యాణం బుధవారం ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్‌లో వైభవంగా నిర్వహించారు. ఈస్ట్ కళ్యాణపురి అధ్యక్షుడు సతీష్‌కుమార్, నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికైంది. బుధవారం జరిగిన కాలనీ సర్వసభ్య సమావేశం ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కాలనీ అధ్యక్షుడిగా వంశరాజ్ బాలనర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు రంగరాజు, సహాయ కార్యదర్శి బాబురావు, కార్యనిర్వాహక కార్యదర్శి వరప్రసాద్, కోశాధికారి తిరుపతిగౌడ్, కార్యవర్గ సభ్యులుగా సంపత్‌రావు, గంగాధర్‌రావు, ఎస్‌ఎం ప్రసాద్, డీఎం రవి, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్ నాయక్, సలహాదారులుగా డీఎస్ ప్రసాద్, ఎండీ ఖాజా మోయినోద్దీన్, ఏబీఎన్ రెడ్డి ఎన్నికయ్యారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన




నేరేడ్‌మెట్‌లో కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తూ..

అల్వాల్: లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ 320 వైస్ గవర్నర్ వి.కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్‌రావునగర్ చారిటబుల్ ట్రస్ సహకారంతో సాధారణ పరీక్షలతో పాటు ఉచిత కంటి పరీక్షలు, దంత పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. నేరేడ్‌మెట్ పరిసర ప్రాంతాల నుంచి సుమారు 150 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్లు ఎం.శ్రీదేవి, క్యాంపు అధ్యక్షులు విజయకుమార్, సీహెచ్ వరప్రసాద్, మండా సురేష్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మనోజ్‌కుమార్ యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మౌలాలి: మౌలాలి డివిజన్ శ్రామికనగర్‌లో రూ.18 లక్షల జీహెచ్‌ఎంసీ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ గున్నాల సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో హేమంత్ కుమార్, శ్రీనివాస్, శివ, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో సరిపడా మందులు ఉంచాలి



సాక్షి, మేడ్చల్ జిల్లా: సీజనల్ వ్యాధులు పంజా విసురుతున్న సమయంలో ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండటంతో పాటు సరిపడా మందులు ఉంచాలని జిలా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ప్రోగ్రామ్ అధికారులు, ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు జిల్లాలో డెంగీ, సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాల స్థితిపై ఆరోగ్య శాఖ అధికారులను పుట్ల శ్రీనివాస్ అప్రమత్తం చేశారు. జిల్లాలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్, ఆస్పత్రుల్లో నమోదవుతున్న కేసులపై నివేదిక సమర్పించాలన్నారు.

రాముడొస్తున్నాడు.. గెలిపించండి



వేదికపై మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



మల్కాజిగిరిలో బహిరంగ సభ

- భయపడే రోజులు పోయాయి..
- రేవంత్‌రెడ్డి పిట్టలాంటోడు..
- బీఆర్‌ఎస్‌లో.. కేసీఆర్ సుప్రీం
- ట్రైలరే ఇది.. సినిమా ముందుంది..
- మల్కాజిగిరిలో మంత్రి మల్లారెడ్డి

మల్కాజిగిరి: మల్కాజిగిరి నుంచి రావణాసురుడు (మైనంపల్లి) వెళ్లిపోయాడని, రాముడు (మర్రి రాజశేఖర్‌రెడ్డి) వస్తున్నాడని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో చాలా రోజుల తర్వాత పండుగ వాతావరణం వచ్చిందన్నారు. ఏళ్లుగా జనం బాధలు, భయాందోళలో ఉన్నారని, ఇక భయపడేది లేదని రామరాజ్యం వస్తుందన్నారు. రాజశేఖర్‌రెడ్డిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ అన్ని పథకాలు తానే అందజేస్తానన్నారు.

కాంగ్రెస్ స్కాములు.. బీఆర్‌ఎస్ స్కీములు

కాంగ్రెస్ పార్టీ అంటే స్కాముల పార్టీగా ప్రజలకు తెలుసున్నారు. రౌడీలు, గుండాలు ఉండటమే కాకుండా కుంభకోణాలు, స్కాములకు పేరొందిన కాంగ్రెస్ పార్టీ 56 సంవత్సరాల్లో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కేసీఆర్ పాలనలో నీళ్లు, నిరంతర విద్యుత్, భగీరథ ద్వారా తాగునీరు, పింఛన్లు, దళిత బంధు, గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, బీసీ బంధులాంటి పథకాలు ప్రజలకు వచ్చాయన్నారు.

రవ్వంతరెడ్డి పిట్టలెక్క..

డబ్బులు ఇచ్చి పీసీసీ పదవి కొనుక్కున్న రేవంత్‌రెడ్డి పొట్టిగా పిట్టలెక్క రవ్వంత ఉంటాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రజలకు ఏ విధంగా పనికి వస్తాడో ప్రజలే నిర్ణయించాలన్నారు. గెలిపించి పంపిస్తే ఏనాడైనా నియోజకవర్గానికి, ప్రజలకు అందుబాటులో ఉన్నాడా..? అని ప్రశ్నించారు.

కేసీఆర్‌రే సుప్రీం..

బీఆర్‌ఎస్‌లో కేసీఆర్ సుప్రీం అని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా ఉపేక్షించేదిలేదన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వెంకటస్వామి వివేక్, జితేందర్‌రెడ్డి లాంటివాళ్లు వ్యతిరేకంగా పని చేశారు కాబట్టే టికెట్లు ఇవ్వలేదన్నారు.

> **అండగా ఉంటా ఆశీర్వదించండి: మర్రి రాజశేఖర్‌రెడ్డి**
>
> మల్కాజిగిరిలో ప్రస్తుతం ప్రత్యేక పరిస్థితి ఉండటమే కాకుండా పార్టీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారని వారికి భరోసా కల్పించడానికే సభ నిర్వహించామని మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉన్నానన్నారు. కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



అల్వాల్‌లో నివాళులర్పిస్తున్న బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్‌గౌడ్



అల్వాల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీజేఎస్ నాయకులు

అల్వాల్: తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే బాపూజీ కన్న కలలు సాకారం అవుతాయని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్‌గౌడ్ అన్నారు. బుధవారం అల్వాల్‌లో తెలంగాణ పితామహుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

టీజేఎస్ ఆధ్వర్యంలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.దయాకర్ అన్నారు. బుధవారం అల్వాల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

ఘనంగా నివాళులు...

మేడిపల్లి: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మేడిపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన వేడుకల్లో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కార్పొరేటర్లు, నాయకులు, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివాళులర్పిస్తున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

సోషల్ మీడియా ఇన్‌చార్జి పదవికి శ్రవణ్‌రెడ్డి రాజీనామా



మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జి పదవీకి మల్లాపూర్‌కు చెందిన నిమ్మల సాయి శ్రవణ్‌రెడ్డి బుధవారం రాజీనామా చేశారు. పార్టీకి సంబంధించిన పోస్టలను సోషల్ మీడియాలో పెడితే కొంతమంది పార్టీ నేతలు తనను వ్యక్తిగతంగా తిడుతున్నారని, ఆ కారణంతో పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ప్రకటించిన ఉప్పల్ అభ్యర్థికి పూర్తి మద్దతుగా పని చేస్తానని తెలిపారు.

చెంగిచర్లలో లడ్డూ రూ.1,11,500



లడ్డు దక్కించుకున్న శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

బోడుప్పల్: చెంగిచర్ల మెయిన్ రోడ్డులో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డును వేలం వేయగా క్రాంతినగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్‌రెడ్డి దంపతులు రూ.1,11,500లకు దక్కించుకున్నారు. మూడు సంవత్సరాలుగా శ్రీనివాస్‌రెడ్డి లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ వారిని అభినందించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



జోషినగర్‌లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబితకిషోర్

అల్వాల్: అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితకిషోర్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని జోషినగర్‌లో రూ.లక్షతో నిర్మించతలపెట్టిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం సాంబయ్య, మేనేజర్ మల్లికార్జున్, శేఖర్, కాలనీవాసులు విజయ్‌కుమార్, శ్యామ్‌ప్రసాద్, రాజా, ప్రసాద్, తిరుమలరావు, ప్రహ్లాద్, సుబ్బలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఈస్ట్ జేఎస్ఎన్ కాలనీవాసులు



హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ ఈస్ట్ జేఎస్ఎన్ కాలనీలో కమ్యూనిటీ హాలుకు నీటి కనెక్షన్ ఇప్పించాలని, స్టోర్ రూమ్‌ను మరమ్మతులు చేయించాలని కాలనీవాసులు బుధవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, శివ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు నడుం బిగిద్దాం



స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో విద్యార్థులు

బోడుప్పల్: పరిసరాల పరిశుభ్రతకు నడుం బిగించి అంటువ్యాధులు ప్రబలకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుందామని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రావణ్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీసులు నిర్వహించారు. కార్యక్రమంలో బోడుప్పల్ నగర పాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జాన్‌పాల్‌రెడ్డి, నారాయణ రెడ్డి, సూపర్‌వైజర్ కమలాకర్, హెల్త్ అసిస్టెంట్ వినోద్, వార్డు ఆఫీసర్ నరేష్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్ణీత స్థలంలో వేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనిల్ అయ్యంగార్, ప్రిన్సిపాల్ నీలిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు

జీపీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని 61 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ (సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జీపీ ఉద్యోగులు, కార్మికులు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు ఉన్నికృష్ణన్, ఐఎఫ్‌టీయూ నాయకుడు శివబాబు మాట్లాడుతూ జీపీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ నెలాఖరు వరకు పరిష్కరించకుంటే.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు సబితా, జేఏసీ రాష్ట్ర కోశాధికారి యాదయ్య, సునీత, భారదమ్మ, పద్మ, శీను, నరసింహ, రవి, రాములమ్మ, చుక్కమ్మ, కీసర, ఘట్‌కేసర్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి ధ్యేయంగా పనిచేశా..

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని ప్రగతినగర్‌లో రూ.9 లక్షల 80 వేల సీడీపీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గంలో రాజకీయాలకు తావు లేకుండా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ ప్రగతినగర్‌లో రికార్డు స్థాయిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేశామని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ ముస్తాక్, గరికె సుధాకర్, శివ, రవీందర్‌రెడ్డితో పాటు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు మరింత విస్తృతం



ఐఎస్‌పీ దేవిరెడ్డి, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్: పోస్టల్ సేవలు ఎనలేనివని స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించిందని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ పోస్టాఫీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ సేవలపై అవగాహన కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోస్టల్ సేవలు అన్ని రంగాల్లోని సేవలను విస్తృత పరిచాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఎస్‌పీ దేవిరెడ్డి సిద్ధార్థ మాట్లాడుతూ పోస్టల్ సేవలపై ప్రతినెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒకే వేదికపై విద్యుత్, టెలిఫోన్ బిల్లులు, పాస్‌పోర్టు, ఆధార్ వంటి అన్ని సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. సేవింగ్ అకౌంట్స్, ఇన్సురెన్స్ రంగంలో సైతం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, ఉప్పల్ పోస్ట్‌మాస్టర్ జి.రవీందర్, పోస్ట్‌మెన్ శ్రీకాంత్, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో సౌకర్యాలేవి..?



ఆస్పత్రి డాక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న సీపీఎం నేతలు

రామంతాపూర్: రామంతాపూర్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్ ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం స్థానిక సీపీఎం నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న వేలాది మంది పేద మధ్య తరగతి ప్రజలకు ఈ ఒక్క ఆస్పత్రే దిక్కని, ఆస్పత్రి ఉన్న ట్యాంకులు అపరిశుభ్రంగా ఉండి పైప్‌లైన్ కనెక్షన్లు తెగిపోవడంతో నీరంతా వృథాగా భవనంపై కప్పుపై నిల్వ ఉందని, దీంతో దోమలు విజృంభిస్తున్నాయన్నారు. అదేవిధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న రోగులకు ఇవ్వాల్సిన రిపోర్టులు ఆస్పత్రిలో ప్రింటర్ చాలాకాలంగా పని చేయకపోవడంతో రోగులకు సకాలంలో వ్యాధి నిర్ధారణ రిపోర్టులు అందడం లేదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు తెరిచి ఉండే ఆస్పత్రిని 24 గంటలు తెరిచి డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించకపోతే మేడ్చల్ జిల్లాలోని డీఎంహెచ్‌వో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ సీపీఎం కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్, మహ్మద్ గౌస్, భీష్మచారి, రాము, వెంకటేష్, ఆటో యూనియన్ నేతలు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో శ్రీనివాస హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఉప్పల్ శ్రీనివాస్ స్కూల్‌లో బంగారు పతకాలను గెలుచుకున్న విద్యార్థులు

ఉప్పల్: విద్యతో పాటు ఆటలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు శ్రీనివాస హైస్కూల్ ప్రిన్సిపల్ మురళీకృష్ణ తెలిపారు. కల్టీవేటింగ్ ఆర్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో శ్రీనివాస స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కాంపిటేషన్‌లో దాదాపు 54 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో ఏడుగురు విద్యార్థులు ఆరాధ్య, ఎస్.మనస్వి, ఎం.సహస్ర బంగారు పతకాలను, వర్షిత, ఇమ్మన్యూల్, రాజు వెండి పతకాలను సాధించుకోగా కె.శ్రీమాన్, క్యాంసం గెలుచుకున్నట్లు తెలిపారు. నాల్గవ తరగతి విద్యార్థిని ఎస్.మనస్వీని రాష్ట్రస్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్‌కు ఎన్నికైనట్లు తెలిపారు. వీరికి ఉపాధ్యాయులు సత్యా, రేష్మా అభినందనలు తెలిపారు.

అందుబాటు ధరల్లో వస్తువులను విక్రయించాలి



షాపును ప్రారంభిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్‌లోని వరంగల్ జాతీయ రహదారిపై భారత్ ఎలక్ట్రానిక్స్ షాపును బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా టీవీలను విక్రయిస్తున్నట్లు చెప్పారు. సంస్థ నిర్వాహకుడు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రో అల్టీమాట్రా మ్యాక్స్ సంస్థ ద్వారా 24 ఇంచుల ఎల్ఈడీ టీవీలను కేవలం రూ.6,500లకే విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఎండీ ముస్తఫా హుస్సేన్, కమాల్ పాషా, సంతోష్ దాబా శ్రీధర్, రఫిక్, బీఆర్ఎస్ నేతలు వేముల సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను తండావాసులకు పంపిణీ చేయాలి



మల్లాపూర్: డివిజన్ పరిధిలోని మిగిలిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తండావాసులకు వెంటనే పంపిణీ చేయాలని తండా అధ్యక్షుడు పీరునాయక్ డిమాండ్ చేశారు. తండాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇవ్వడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వాన్ని నిరసిస్తూ ప్లకార్డులతో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలో మొత్తం 176 ఇళ్లను నిర్మిస్తే 127 మందికి పంపిణీ చేశారన్నారు. 2015లో సింగం చెరువు తండాకు వచ్చిన సీఎం కేసీఆర్ మరో 32 మందికి ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ విషయమై తహసీల్దార్, ఎమ్మెల్యే, కార్పొరేటర్, కలెక్టర్ తదితరులను కలిసినా స్పందించలేదన్నారు.

ఉప్పల్ మండల ప్రైవేట్ స్కూల్స్ నూతన కార్యవర్గం

ఉప్పల్: ఉప్పల్ మండల ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల అధ్యక్షుడిగా సాగర్ గ్రామర్ స్కూల్స్ కరస్పాండెంట్ బత్కిరి ధన్‌సాగర్ ఎన్నికయ్యారు. ఉప్పల్ మండల ప్రైవేట్ గుర్తింపు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ న్యూ భరత్‌నగర్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపు 40 పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శిగా గాయిత్రి, స్కూల్ కరస్పాండెంట్ కర్ర జయపాల్‌రెడ్డి, కోశాధికారిగా సాయివికాస్ స్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ జహంగీర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యాదగిరి, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

